క్లుప్తంగా

ప్రపంచ స్కౌట్ దినోత్సవం



రాబర్ట్ బడేన్ పావెల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు: శ్రీ రాబర్ట్ బడేన్ పావెల్ జయంతిని పురస్కరించుకొని గురువారం ములకనూరు జెడ్పీహెచ్ఎస్‌లో స్కౌట్ దినోత్సవాన్ని నిర్వహించారు. రాబర్ట్ బడేన్ పావెల్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం పరమేశ్వరప్ప,స్కౌట్ మాస్టర్ విజయ్‌కుమార్, హనుమంత్ రెడ్డి, జయలక్ష్మి, చిత్తప్ప, శివానంద, సురేష్, మారుతి పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్ దినోత్సవం

కుందుర్పి: మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రపంచ స్కౌట్ దినోత్సవం నిర్వహించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ పతాక ఆవిష్కరణ అనంతరం సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ కార్యదర్శి బొమ్మయ్య, టీచర్ షహీన తదితరులు పాల్గొని, మాట్లాడారు.

గ్రంథాలయ పుస్తకాల వితరణ



సంఘ ప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: నక్కలపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు స్థానిక ఎన్ఆర్ఐ వాసవీ సంఘం ఆధ్వర్యంలో రూ.24,000 విలువజేసే పుస్తకాలను వితరణ చేశారు. గురువారం పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసులు అధ్యక్షతన పుస్తక మిత్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంఈఓ మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ రామిరెడ్డి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పీసీ కమిటీ అధ్యక్షులు వీరారెడ్డి తదితరుతో కలిసి మిలటరీలో పనిచేస్తున్న 15 కుటుంబాల సభ్యులను సన్మానించారు.

లండన్‌లో ఎంబీబీఎస్ విద్యార్థి మృతి

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గానికి చెందిన తిప్పేస్వామి ధనలక్ష్మి దంపతుల కుమారుడు క్రిష్ణ (22) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. లండన్‌లో ఎంబీబీఎస్ విద్యార్థి చేస్తున్న కృష్ణ అనారోగ్యంతో మృతిచెందాడు. డాక్టరై ఇంటికి వస్తాడనుకుంటే శవమై వస్తున్నాడని తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు.

హుండీ కానుకల లెక్కింపు

కంబదూరు: స్థానిక పురాతన మల్లేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలను సర్పంచ్ పద్మావతి తిమ్మప్ప, ఆలయ ధర్మకర్త మల్లూరి వెంకటేశులు, ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. గతేడాది శివరాత్రి నుంచి ఇప్పటి వరకు వచ్చిన హుండీ కానుకలను లెక్కించగా, రూ.2,17,602 ఆదాయం వచ్చినట్లు ఈఓ నరసింహమూర్తి తెలిపారు. హుండీ లెక్కింపులో గ్రామపెద్దలు నీలి శంకరప్ప, వసంతరాయుడు, భీమసేనప్ప, గండికోట హనుమంతరాయుడు, బేల్దారి హనుమంతరాయుడు, వార్డు మెంబర్ రమేష్, మల్లి, నంద తదితరులు పాల్గొన్నారు.

రాతిదూలం లాగుడుపోటీలు

కణేకల్లు: మండలంలోని గెనిగెరలో శ్రీపాండురంగస్వామి ఉత్సవాల్లో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలు గురువారం ఉత్సాహంగా జరిగాయి. గూలెప్పకు చెందిన ఎద్దులు ప్రథమ స్థానం, భీమలింగకు చెందిన ఎద్దులు ద్వితీయ స్థానంలో నిలిచాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ నాగిరెడ్డి గూలెప్పకు రూ.3వేలు, భీమలింగాకు రూ.2వేల నగదు బహుమతి అందించారు.

ఇంటి వద్దే ఓటింగ్

గుమ్మఘట్ట: 80 ఏళ్ల పైబడిన వారు, వికలాంగులు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారిని గుర్తించి, అలాంటి వారికి ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ రఘు, ఆర్ఐ చంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

చిన్న చెరువుకు నీరు విడుదల



చిన్నచెరువులోకి నీరు విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక సుంకలమ్మ కట్టకు ఆనుకొని ఉన్న చిన్న చెరువుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు నీటిని విడుదల చేశారు. పశువులకు, ఇతర అవసరాలకు వాడుకునేందుకు హంద్రీనీవా నీటితో చెరువు నింపాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డిని పాతపేట, తలారివీధికి చెందిన ప్రజలు, రైతులు కోరారు. స్పందించిన ఆయన సర్పంచ్ లలితమ్మ, నాయకులు బసవరాజు, ఈఓ గౌస్‌సాహెబ్‌ను నీటి విడుదల చేయించాలని సూచించారు. గురువారం రైతులు, వైఎస్సార్‌సీపీ నేతలు మార్కెట్ యార్డు వెనుక వైపు ఉన్న హంద్రీనీవా కెనాల్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, చెరువులకు విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మూలగిరిపల్లి ఓబన్న, వడ్లషేక్షావలి, పామిడి సలీం, అంగడాల ఆంజి, జోగిభీమా, పచ్చిరవి, వేమన్న, తలారిశీనా, రైతులు మహనంది, అంజి, తలారి భాస్కర్, జయప్ప, ప్రసాద్, చిరంజీవిలు పాల్గొన్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు ఓంకారమ్మ ఉరవకొండ పట్టణానికి చెందిన ఈమె భర్త నారాయణ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టాడు. పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని పోషించడం ఎంతో భారంగా మారింది. అద్దె ఇంట్లో ఉంటూ దుర్భర జీవితం గడిపేది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత జగనన్న లేవుట్‌లో రూ.5 లక్షల విలువ చేసే స్థలం, పక్కా ఇల్లు మంజూరయ్యింది. ఇంటిని ర్మాణం పూర్తి చేసుకొని, చిన్న కిరాణాషాపు నడుపుతోంది. కష్టకాలంలో ఆదుకున్న జగనన్న ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఓంకారమ్మ చెప్తోంది.



ఈచిత్రంలో మగ్గం నేస్తున్న మహిళ పేరు సి.జ్యోతి. ఉరవకొండ చౌడేశ్వరి కాలనీలో చిన్న రేకుల షెడ్డులో రూ.3 వేల అద్దెకు ఉండేది. ప్రతినెలా అద్దె చెల్లించలేక అవస్థలు పడేది. జగనన్న లేవుట్‌లో ప్రభుత్వం స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేసింది. ఇల్లు నిర్మించుకొని అదే ఇంట్లో మగ్గం నడుపుతోంది. ఈమె కుటుంబానికి నేతన్ననేస్తం, అమ్మఒడి పథకాలూ వర్తించాయి. జీవితంలో సొంతింటి కల నెరవేరదనుకున్న సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాకు రూ.లక్షల విలువజేసే ఇంటి పట్టాతోపాటు పక్కా గృహం నిర్మించి, ఇచ్చిందని, జగనన్నకు రుణపడి ఉంటామని జ్యోతి చెప్తోంది.

జగనన్న అనుగ్రహంతో
మరో ఊరు వెలిసింది!

- అర్హులందరికీ నెరవేరిన సొంతింటి కల
- 26 వేల పక్కా గృహాల మంజూరు
- రాష్ట్రంలోనే ఇళ్ల నిర్మాణాల్లో ఉరవకొండకు రెండో స్థానం

మండలం	మొత్తం ఇంటి పట్టాలు	మంజూరైన పక్కా గృహాలు
ఉరవకొండ	2,209	8,827
కూడేరు	1,013	3,029
వజ్రకరూర్	2,206	5,251
విడపనకల్లు	2,317	4,672
బెళుగుప్ప	906	4,221
	8,651	26,000



ఊరిని తలపిస్తున్న ఉరవకొండ జగనన్న కొలిమి లేవుట్

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత నియోజకవర్గంలో 8,651 పట్టాలు మంజూరు చేసింది. రికార్డు స్థాయిలో 26 వేల ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటికే మొదటి విడతగా 12వేల గృహ ప్రవేశాలు అయ్యాయి. రెండోదశలో 8వేల గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఎన్నో ఏళ్ల ఉరవకొండ ప్రాంత వాసుల కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నెరవేర్చింది. పేదలకు ఇళ్లు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రంలోని రెండో స్థానంలో నిలిపింది. జిల్లాలో ఉరవకొండ ప్రాంతాన్ని ఆదర్శంగా నిలిపింది. టీడీపీ హయాంలో విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాజకీయ కక్షతో నిరుపేదలకు చెల్లని పట్టాలు ఇచ్చింది.

శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు..

ఉరవకొండ నియోజకవర్గంలో 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. పేదలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం సిమెంట్,



ఇసుక, నీరు అందుబాటులో ఉంచింది. దీంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేస్తున్నారు.

జగనన్న చలువతోనే ఇల్లు



జగనన్న చలువతో నాకు పక్కా ఇల్లు మంజూరయ్యింది. ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామగ్రి అందింది. ఇంటి బిల్లు బ్యాంకు ఖాతాలో జమ అయ్యింది. జీవితంలో ఇంత త్వరగా ఇల్లు నిర్మించుకుంటానని అనుకోలేదు. సొంతింటి కల నెరవేర్చిన జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. – సమీన్, లబ్ధిదారు, ఉరవకొండ

అవస్థలు తీరాయి



సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో జీవనం సాగిస్తూ అవస్థలు పడేవాళ్లం. విశ్వేశ్వరరెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్ల మాకు పక్కా ఇల్లు మంజూరయ్యింది. విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఇల్లు ప్రారంభించుకున్నాం. జగనన్న మేలును ఎన్నటికీ మరువలేం. – గౌరి, లబ్ధిదారు ఉరవకొండ

దార్శనికుడు అబుల్ కలాం ఆజాద్

- అనంతపురం ఎంపీ తలారి రంగయ్య



అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దార్శనికుడని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం (సరోజా కాంపౌండ్) ఆవరణలో అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కోఆప్షన్ అఫ్జల్, మైనార్టీ నాయకులు షేక్షావలి, ఇబ్రహీం, యాసీన్, టిప్పు, హబీబ్, జాకీర్, వైస్ ఎంపీపీ కాంతమ్మ, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, ఎంఎస్ రాయుడు, అంజి, టైలర్ శీను, రాము, రామిరెడ్డి, సూరి పాల్గొన్నారు.

చంద్రబాబుకు వలంటీర్లంటే వణుకు

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: టీడీపీ అధినేత చంద్రబాబుకు వలంటీర్ల పేరు వింటేనే వణుకు పుడుతోందని, వారి సేవలను చూసి, ఓర్వలేక పుత్రుడు లోకేష్, దత్తపుత్రుడు (పవన్ కల్యాన్), ఎల్లోమీడియాతో విషం చిమ్మేలా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. గురువారం రాయదుర్గం అర్బన్ వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాస్ యాదవ్, వలీబాషా, కమిషనర్ షేక్‌మాలిక్, పట్టణ కన్వీనర్ ఆరవ శివప్ప, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ఇన్ చార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సేవావజ్ర, సేవారత్నా, సేవామిత్రలకు పురస్కారాలు అందించారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం..

ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ తులసిమొక్కలా ఎదిగి, మహా వృక్షంలా పేదలకు నీడనిస్తోందన్నారు. కోవిడ్ సమయంలో వలంటీర్లు అందించిన సేవలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2.55 లక్షల కోట్లు పేదల ఖాతాలకు జమ చేసిన జగన్ కావాలా? .. మోసకారి చంద్రబాబు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకుడు పొరాళ్ల శివా, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావన్య, శారద, శ్రీలక్ష్మి, పద్మజ, మమత, బండి అజయ్, ఫకృద్దీన్, కోఆప్షన్ కడ్డిపుడి నజీర్, వార్డు ఇన్‌చార్జులు దివాకర్, గంగాధర, రామాంజనేయులు, బషీర్, స్టోర్ బుజ్జి, పైతోట రఘు, నిజామ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



రాయదుర్గం అర్బన్‌లో పురస్కారాలు అందిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

గుమ్మఘట్ట: మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, ఎంపీడీఓ గౌరిదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, వైస్ ఎంపీపీలు రామకృష్ణారెడ్డి, సిరిగె జయమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఎంపీటీసీలు,సర్పంచులు, వలంటీర్లు ,వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, శివారెడ్డి, మురడి మురళీమోహన్ రెడ్డి, యర్రగుంట వెంకటరెడ్డి, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, ఎంపీడీఓ అల్లా బకాష్ , ఈఓపీఆర్డీ రంగనాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఏపీ ప్రథమ స్థానం



మాట్లాడుతున్న వై.రాజశేఖర్‌రెడ్డి

వజ్రకరూరు: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ ఐటీవింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం రాగులపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాప్రగతిపై వైఎస్సార్‌సీపీ ఐటీవింగ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఐటీవింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యంరెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ స్వామి, భాస్కర్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు

కళ్యాణదుర్గం: వలంటీర్లు సంక్షేమ వారధులు అని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో నియోజకవర్గ స్థాయి వలంటీర్ల వందనం కార్యక్రమం జరిగింది. ఎంపీ మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేలా వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ రుణపడి ఉండాలన్నారు. 2024 ఎన్నికల్లో వలంటీర్లు మరింత బాధ్యతతో పనిచేస్తూ మరోసారి అత్యధిక మెజార్టీతో సీఎం జగనన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా వలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో పాటు సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, జెడ్పీటీసీలు ప్రభావతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, డీసీసీబీ డైరెక్టర్ రామాంజనేయులు, కురబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ బసవరాజు, జేసీఎస్ కన్వీనర్లు ఆంజనేయులు, గంగాధర్, రాము, సీనియర్ నాయకులు పోస్టు కిష్ట, నాగరాజు, ఎంఎస్ రాయుడు, గొల్ల సూరి, నిజవల్లి బాబు, బిక్కిహరి, షేక్షావలి, ఇబ్రహీం, మల్లికార్జున, ఐదు మండలాల ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

సచివాలయాలతోనే అభివృద్ధి

కళ్యాణదుర్గం: గ్రామ సచివాలయాల శాశ్వత భవనాలతో పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం సాయంత్రం కళ్యాణదుర్గం మండల పరిధిలోని దురదకుంటలో భట్టువానిపల్లి, దురదకుంట గ్రామాలకు సంబంధించి రూ.43.06 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.23.08 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, ఎంపీపీ మారుతమ్మ, జెడ్పీటీసీ బొమ్మన్న, తాలూకా సంఘం అధ్యక్షుడు దొణస్వామి, ఎంపీటీసీ సుజాతమ్మ, పీఆర్ డీఈ రాజన్న, ఇంజనీర్ కిశోర్, ఎంపీడీఓ సాలమాన్, ఇంజనీర్ అనీల్, ఏఓ జగదీష్, డీసీసీబీ డైరెక్టర్ రామాంజనేయులు, స్థానిక నాయ కులు బ్రహ్మయ్య, రవి, వన్నూరుస్వామి, డీలర్ ఆంజనేయులు, చౌడప్ప, గొల్ల సూరి, మల్లికార్జున, ఎంఎస్ రాయుడు, టైలర్ శీను, చరణ్, చిరు, ప్రసాద్,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల జ్యోతుల ఊరేగింపు



కొల్లాపురమ్మ దేవమ్మ , జ్యోతుల ఊరేగింపులో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: కణేకల్లులో గ్రామ దేవతలైన కొల్లాపురమ్మ, దేవమ్మ జ్యోతుల ఊరేగింపు గురువారం ఘనంగా జరిగింది. అమ్మవారికి కుంకుమార్చన, మంగళారతి, మహా మంగళారతి, పంచామృతాభిషేకం పూజలు చేశారు. అనంతరం ఉత్సమూర్తులను ఎడ్లబండిలో ఉంచి చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయం నుంచి కొల్లాపురమ్మ,దేవమ్మ దేవతమూర్తుల ఆలయం వరకు ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పూజలు చేశారు. పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ కేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వై.చంద్రమోహన్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోకుర్తి జయరామిరెడ్డి, ఆర్కే బదీ, చంద్రశేఖర్, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, పాటిల్ చెన్నకేశవరెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, కెనిగుంట రామిరెడ్డి, భీమిరెడ్డి, బండి బసవరాజు, ప్రదీప్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం

వజ్రకరూరు: సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరంలో అవకతవకలు భయటపడ్డాయి. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి31 వరకు మండలంలో ఉపాధి హామీ పథకం ,పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ తదితర వాటిలో జరిగిన పనులను ఈనెల 9 నుంచి 20 వరకు గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరంలో జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, వాటర్‌షెడ్ ఏపీడీ సుధాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలోఎంపీడీఓ విజయలలిత, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, ఏపీడీ విజ యలక్ష్మి, ఎస్ఆర్పి లోకేష్, ఏపీఓ లక్ష్మి,టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

కొల్లాపురమ్మ విగ్రహ ప్రతిష్ట

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎస్సీకాలనీవాసుల ఆధ్వర్యంలో కొల్లాపురమ్మ విగ్రహ ప్రతిష్ట గురువారం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు, వీరశైవ లింగాయతీ రాష్ట్ర అధ్యక్షుడు దండిన శివానంద హాజరయ్యారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కుందుర్పి: కుందుర్పి మీదుగా శెట్టూరు మండలం లక్ష్మంపల్లికి తరలిస్తున్న 240 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. గురువారం మలయనూరు చెక్‌పోస్టు చేపట్టిన తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై మద్యం తరలిస్తూ లక్ష్మన్న అనే వ్యక్తి పట్టుబడినట్లుగా తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిపై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి



కూడేరులో రిజిష్టర్లను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమాదేవి

కూడేరు: గ్రంథాలయాల్లో ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉద్యోగావకాశాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమాదేవి సూచించారు. గురువారం ఆమె కూడేరులోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. పంచాయతీ తరపున గ్రంథాలయానికి రావాల్సిన సెస్‌పై ఆమె ఆరా తీశారు. రోజు ఎంత మంది పాఠకులు గ్రంథాలయానికి వస్తుంటారని లైబ్రేరియన్ రాధారాణిని అడిగి తెలుసుకున్నారు. పురాణాలు, ఇతర విలువైన పుస్తకాలపై ప్రజలకు తెలియజేసి ఎక్కువ మంది సభ్యత్వం పొందేలా చూడాలని ఆమె సూచించారు.

నేటి నుంచి కల్యాణోత్సవాలు

బెళుగుప్ప: మండలంలోని శ్రీరంగాపురం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి తిరు కల్యాణోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏటా ఆలయంలో నిర్వహించే తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుంచి సుప్రభాత సేవ, గణపతి పుణ్యానాంది, నవగ్రహారాధన, మధ్యాహ్నం 3గంటలకు గణపతి హోమం, పూర్ణాహుతి, అన్నసంతర్పణ నిర్వహించనున్నారు. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామికి కల్యాణోత్సవం అనంతరం తిరుకల్యాణోత్సవ విగ్రహాలు ఊరేగింపు ఉంటుందని ఈఓ శోభ తెలిపారు.

ఘనంగా సరస్వతీపూజ

కూడేరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం సరస్వతి పూజ ఘనంగా జరిపారు. సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కనులపండువగా పల్లకీ ఉత్సవం

వజ్రకరూరు: స్థానిక షిర్డీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనులపండువగా జరిగింది. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థప్రసాదాలు వినియోగం, మహామంగళహారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం కనులపండువగా నిర్వహించారు.

ఎస్కే' ట్రస్ట్ సేవలు అమోఘం

కుందుర్పి: ఎస్కే చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘమని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వ్యవస్థాపకులు లీలా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆమె మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు లెనిన్ బాబుకు లీలా లక్ష్మీరెడ్డి రూ.1.50 లక్ష విరాళం అందించారు. కార్యక్రమంలో సభ్యులు రాజు, లక్ష్మణమూర్తి, రఘువీరా, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: ముదిగల్లు గ్రామానికి చెందిన సౌజన్యకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ రూ.40 వేల చెక్కును గురువారం అందించారు.

మైనార్టీ నాయకుల ప్రచారం

విడపనకల్లు: మండలంలోని వి.కొత్తకోటలో మైనార్టీ నాయకులు గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నాయకులు ఉరవకొండ జేసీఎస్ కన్వీనర్ ఆసిఫ్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరం బాషా, పట్టణ కన్వీనర్ జాకీర్, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం ,లతీఫ్, నాయకులు దాదు, ఖాదర్,జాకీర్,వలి, సలీం, బషీర్, పామిడి నూర్, హనుమంతు, ఎంపీటీసీ తిమ్మరాజు, సంజప్ప,ఆనందు, రాఘవేంద్ర నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోమారు గెలిపించండి

వజ్రకరూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు గెలిపించాలని వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం నాయకులు పి లుపునిచ్చారు. గురువారం వజ్రక రూరు మండలం ఎస్ఎస్‌పీ తండాలో గిరిజన విభాగం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డుల పంపిణీ

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలోని 18 సచివాలయాల పరిధిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కొత్త హెల్త్‌కార్డులను పంపిణీ చేస్తున్నారు. 18 సచివాలయాల పరిధిలోని 32 వార్డుల్లోనూ ప్రభుత్వం నుంచి సరఫరా అయిన హెల్త్‌కార్డులను ఇళ్లకే పంపిణీ చేస్తున్నారు. పట్టణంలో 12,933 హెల్త్ కార్డులు సరఫరా కాగా, వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఎంపీ రంగయ్య పర్యటన

కంబదూరు: మండలంలో ఎంపీ,వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య శుక్రవారం పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం రాంపురం,ఎగువపల్లి,ఎర్రమల్లేపల్లి,మధ్యాహ్నం వెంకటంపల్లి, పాళ్లూరు, సాయంత్రం కొత్తమిద్దెల,ములకనూరు,కదిరిదేవరపల్లి గ్రామాల్లో ఎంపీ పర్యటిస్తారన్నారు.

నేడు 'ఆరోగ్య సురక్ష' శిబిరం

గుమ్మఘట్ట: మండలంలోని సిరిగెదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు రమేష్,బాలాజినాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

సొంత నిధులతో సిస్టన్ ఏర్పాటు

రాయదుర్గం: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్ పకృద్దీన్ తన సొంత నిధులతో తాగునీటి సిస్టన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం మెట్టు గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేస్తున్నట్టు కౌన్సిలర్ తెలిపారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

రాయదుర్గం రూరల్: మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తిని కళ్యాణదుర్గం పూర్వ విద్యార్థులు గురువారం సన్మానించారు. కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు రాయదుర్గం వచ్చి సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది కుమారి శాంతి, నాగమణి, శ్రీరాములు, వన్నూరుస్వామి , గంగాధర, రవిబాబు, ఇషాక్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆముదం తోటకు నిప్పు

బెళుగుప్ప: మండలంలోని ఆవులెన్నకు చెందిన రైతు తిప్పేస్వామికి చెందిన ఆముదం తోటకు గురువారం నిప్పంటుకుంది.దాదాపు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లింది. సమాచారాన్ని బాధితుడు పోలీసులు, రెవెన్యూ అధికారులకు తెలియజేశాడు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుమ్మఘట్ట: మండలంలోని రంగసముద్రానికి చెందిన నరసింహరెడ్డి (52) బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి గాయాలు

విడపనకల్లు: ఉండబండలోని అంబిక హోటల్లో గ్యాస్ సిలండర్ పేలి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు.. అంబిక సోదరుడు వంద్రప్ప హోటల్‌లో వంటలు చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా,లీక్ అయ్యి సిలిండర్ పేలిపోయింది. సిలండర్‌ను పేలడంతో ఇల్లు కాలిపోయింది. నగదు, ఫ్రిజ్, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి. వంద్రప్పకు కుడి చేయికిగాయాలయ్యాయి. హోటల్‌లో ఎవరూలేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. దాదాపు రు.3 లక్షల వరకు నష్టపోయినట్లు బాధితులు తెలిపారు.

సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో ఫాతెహాలు

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి, నూతన వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు చేశారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఆర్ఓ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి

వజ్రకరూరు: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కొనకొండ్ల ఎంజేపీ గురుకుల పాఠశాలలో ఎస్ఎంఎఫ్ నిధులతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్‌ను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్ జోనాథన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.